

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
మంగళవారం
30-7-2024
పేజీలు 4
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

డబ్బులిస్తేనే స్టాండింగా..?

జీవీఎంసీలో కార్పొరేటర్ 'పీలా'కు చుక్కెదురు –పీలాతో తమ్ముళ్ళ వాదులాట –పార్టీలో కష్టపడినవారికి మీరేమిచ్చారంటూ ప్రశ్నలు –కూటమిలో భాగస్వామ్యమైనా జనసేనకు ఒక్క పదవి లేదాయే –బీజేపీకి కూడా అంతే..!

పి.ఎ.రావు

(సూర్య బ్యూరో-విశాఖపట్నం)

ఆలూ లేదు..చూలూ లేదు..కొడుకు పేరు సోమలింగం అన్నట్టుంది జీవీఎంసీలోని టీడీపీ తీరు. సాధారణ ఎన్నికల్లో కూటమి పార్టీలు గెలిచిన తర్వాత ఎప్పుడెప్పుడు జీవీఎంసీ పీఠం ఎగురేసుకుపోదామా అన్నట్టు నేతలు చూస్తున్నారు. అంతేనా రానున్న స్థాయీ సంఘం ఎన్నికల్లో పదికి పది సభ్యుల బృందాన్ని తీసుకు పోదామని ఆ పార్టీ నేతలు ఉవ్విళ్లూరుతున్నారు. కానీ సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కార్పొరేటర్ పీలా శ్రీను (కాబోయే మేయర్)ను ఆ పార్టీ సీనియర్ కార్యకర్తలు, కార్పొరేటర్లూ దుమ్ము దులిపేశారు. రూ.20లక్షలిస్తే స్టాండిరగ్ కమిటీలో సభ్యత్వం వచ్చేలా చేస్తామని టీడీపీ ఎమ్మెల్యేలు హామీ ఇవ్వడంతో కొంతమంది ఆశావహులు ఇప్పటికే డబ్బులు వెదజల్లేశారు. అయితే కరోనా వంటి కష్టకాలంతో పాటు పార్టీ ఓడిపోయిన సమయంలోనూ తాము జెండాల్ని మోసామని, పార్టీ బలోపేతానికి కృషి చేశామని, అలాంటిది తమను కాదని డబ్బులిస్తేనే స్థాయి సంఘం ఎన్నికల్లో సభ్యత్వం ఇస్తారా అంటూ టీడీపీ కార్పొరేటర్లు కొంతమంది ఎదురు దాడి చేయడం ఆ పార్టీ నేతలకు రుచించలేదు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు లేని పట్టింపు ఇప్పుడెలా వచ్చిందంటూ కార్పొరేటర్ సేనాపతి వసంత దంపతులు పీలాపై రెచ్చిపోయారు. అంతేకాకుండా తాము చెప్పినట్టు వినకపోతే జీవీఎంసీ స్టాండిరగ్ కమిటీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు సైతం పాల్పడతామని ఓ దశలో హెచ్చరించినట్టు తెలిసింది. దీంతో అక్కడే ఉన్న కార్పొరేటర్లు గంధం శ్రీను, పీలా శ్రీను కూడా టీడీపీ నగరాధ్యక్షుడు గండి బాబ్జీకి ఫోన్ చేసి విషయం చెప్పగా ఆయన కూడా సర్దిచెప్పేందుకు ప్రయత్నించారు. గండి బాబ్జి చొరవ తీసుకొని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబుకు కూడా ఫోన్ చేసి విషయం చెప్పినా ఫలితం లేకపోయింది. పార్టీలో కష్టపడిన వారికి మీరేమి చ్చారంటూ సహచర కార్పొరేటర్లు ప్రశ్నించారు. అంతేకా కుండా డబ్బులిస్తేనే స్థాయీ సంఘ ఎన్నికల నామినేషన్‌కు అవకాశం ఇస్తారా అంటూ ప్రశ్నించేసరికి కార్పొరేటర్ పీలా శ్రీను గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్టయింది. ఎట్టకేలకు గండి బాబ్జి చొరవతో శాంతించారు.

కమలం, గ్లాసులకు స్థాయేదీ?

ఇదే సమయంలో కార్పొరేటర్ గంకల కవిత కూడా ఎదురు దాడికి దిగారు. సార్వత్రిక ఎన్నికల్లో కలిసి పని చేస్తే కనీసం స్థాయీ సంఘ ఎన్నికల్లోనూ జనసేన, బీజేపీకీ చోటే లేదని, డబ్బులిస్తేనే పదవుల పందేరం ఏంటంటే కార్పొరేటర్ ప్రశ్నించారు. అందుకు ఆమె భర్త అప్పారావు కూడా వంతపాడారు. దీంతో జీవీఎంసీలో జరుగుతున్న పరిస్థితుల్ని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు వివరించగా, ఆయన కూడా మనకెందుకులే ఇవన్నీ అంటూ సర్దిచెప్పినట్టు తెలిసింది. ఇదే విషయాన్ని బొమ్మిడి రమణ వంటి వారు కూడా ప్రశ్నించినట్టు సమాచారం. మొత్తానికి ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే టీడీపీలో పెద్ద ఎత్తున ఇలా దుమారం రేగడం, స్థాయీ సంఘ సభ్యుడిగా పోటీలో నిలవాలంటే రూ.20లక్షలివ్వాల్సిందేనని నేతలు బేరమాడడం, ఇన్నాళ్లూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తమను కాదని ఎవరు రూ.20లక్షలిస్తే వారికే అవకాశమివ్వడాన్ని టీడీపీ నేతలు ప్రశ్నిస్తుండడంతో కాబోయే మేయర్ అభ్యర్థి పీలా శ్రీనుకు ఏం చేయాలో పాలుపోయడం లేదు.

'రెడ్ బుక్'లో తొలిపేరు..

కేకే రాజు పూర్వ వైభవానికి మరక తప్పదంటున్న నేతలు

బెంబేలెత్తుతున్న కన్నపరాజు

మల్లవరపు శ్రీనివాసరావు

సూర్య ప్రధాన ప్రతినిధి, విశాఖపట్నం

కేకే రాజు..విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఈ పేరంటే తెలియని వారుండరు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ జీవీఎంసీ కార్పొరేటర్ ఎన్నికల్లో అధికారంలో ఉన్న ఎమ్మెల్యేల కంటే అధిక సీట్లు సాధించిన ఘనత ఆయనదే. వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డితో నేరుగా సత్సంబంధాలు కలిగిన వ్యక్తి. నేతలకు అందుబాట్లో ఉంటూ ఎవరికి ఏం కావాలంటే అది చేసి పెట్టినటువంటి వ్యక్తి. కానీ ఆ వైభవానికి ఇప్పుడు మరకలు పడుతున్నాయి. విశాఖ ఫోర్ట్‌టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న భవనం ఇప్పుడు వెలిసిపోయింది. ఒకప్పుడు ఈ ప్రాంతాన్నే శాసించిన కేకే రాజు ఇప్పుడు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. మొన్నటి ఎన్నికల ముందు వరకు ఆయన హడావుడి అంతా ఇంతా కాదు. ఎన్నికల్లో ఆయన ఓడిపోవడంతో ఇప్పుడాయన వర్గం కూడా కనిపించకుండా పోయింది. 2019కి ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఆ తర్వాత అధికారంలోకి వచ్చినప్పుడు కూడా కేకే రాజు వైభవమే వేరు. ఓ మాంచి కారు..మరో గన్‌మన్..ఇంకో పీఏ ఇలా ఉండేది ఆయన వైభవం. కానీ ఇప్పుడాయన పేరు 'రెడ్‌బుక్'లోని మొదటి పేజీకెక్కింది. త్వరలో ఆయన అరెస్టు అయిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదని ఆయన సామాజిక వర్గానికి చెందిన నేతలే చెబుతున్నారు. కేకే రాజు ఓ వైపు ప్రజల మనసుల్ని గెలుచుకునేందుకు ప్రయత్నించినా, మరోవైపు తనకు కావాల్సిన దాన్ని తాను దక్కించుకునేందుకు, వైసీపీ అధినేత జగన్ నుంచి మార్కులు కొట్టేసేందుకు చేసిన దుశ్చర్యలు మాత్రం ఆయన్ను వెంటాడుతూనే ఉన్నాయి.

ఆందోళనలో ఆయన వర్గీయులు

కేకే రాజు వర్గీయులు ప్రస్తుతం ఆందోళనలో ఉన్నారు. 2019నుంచి వైసీపీ అధికారంలో ఉన్నన్నాళ్లూ ఆయన దారే వేరన్నట్టుండేది. విశాఖలో ఆయన తన నేర సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ వెళ్లారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయనింటి పట్టు దులిపేందుకు సిద్ధమైపోయారు. విశాఖ

మిగతా 2లో

సమస్యలు పరిష్కరించి ప్రగతిని సాధించాలి

–ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన వినతులు 200 –జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, జులై 29, మేజర్‌న్యూస్: సమస్యలు పరిష్కరించి ప్రగతిని సాధించాలని, అందిన అర్జీలకు నాణ్యతతో కూడిన సత్వర పరిష్కారాన్ని అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) మీకోసం కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 200 అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమద్ ఖాన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతి రావు, డిఆర్డిఎ, పి.డి కిరణ్, సిఈఓ జిల్లా పరిషత్ వెంకటేశ్వర రావు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో

దేవస్థానం భూముల ఆక్రమణలను అరికట్టాలి

జిల్లా కలెక్టర్‌ను కోరిన సీపీఎం నాయకులు

అనకాపల్లి, జూలై 29, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణం ఫూల్‌బాగ్ రోడ్డులో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థాన (అంబికా బాగ్) భూములకు రక్షణ కల్పించి, ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ధర్నా చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కె. లోకనాథం మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా అనకాపల్లి పట్టణంలో గల ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న ఫూల్‌బాగ్ రోడ్డులో రాణిగారి పూలతోట సర్వేనెంబర్ 66 (టిడి నెంబర్ 3274)లో సుమారు రూ.11 వందల కోట్లు విలువైన 29.71 ఎకరాల భూమిని శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం (అంబికా బాగ్)కు చెముడు ఎస్టేట్ మహారాణి వైరిచర్ల చంద్రముఖి మహాదేవి 1957 జూలై 20న ఈ భూములను దీప, దూప, నైవేద్యాల నిమిత్తం ఆలయానికి రిజిస్ట్రేషన్ చేసి అప్పగించరన్నారు. అప్పటి నుండి దేవస్థానం ఆధీనంలోనే ఈ భూములు వున్నాయని, భూములు ధరలు విపరీతంగా పెరగడంతో కొంతమంది రాజకీయ నాయకులు ఈ భూములు ఎలాగైనా కబ్జా చేయాలని దురుద్దేశంతో ప్రయత్నిస్తున్నారని దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఈ భూమి మీద వచ్చే ఆదాయం దేవుడికి దీప, దూప, నైవేద్యం కోసం ఉపయోగిస్తున్నారని దానిని కొనసాగించాలన్నారు. చంద్రముఖి దేవి మరణ అనంతరం ఈ భూములను తమకు అప్పగించాలని ట్రస్టీ వారు దేవస్థానం అధికారులును 1963లో కోరారు. దేవస్థానం వారు ఈ భూములు దేవస్థానంకే చెందుతాయని తెలియపర్చారు. దీనిపై ట్రస్టీ వారు కోర్టును ఆశ్రయించారు. కోర్టు విచారణ అనంతరం 1996లో దేవస్థానంకే ఈ భూములు చెందుతాయని కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. అప్పటి నుండి ఈ భూములు దేవస్థానం వారు స్వాధీనం చేసుకొని చుట్టూ ఫెన్సింగ్ వేసి బోర్డులను ఏర్పాటు చేశారు. వాటికి రక్షణగా సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేశారు. అనకాపల్లి నగరం నడిబొడ్డున ఈ భూములు వున్నాయి. ఇటీవల కాలంలో భూముల విలువ పెరగడంతో కొంత మంది ఈ భూములను కాజేయాలని కుట్రలు పన్నుతున్నారాన్నారు. అందులో భాగంగానే కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు 2022 నవంబర్ 27న ఈ కంచెలను తొలగించే ప్రయత్నం చేశారు. నాడు ఆక్రమంగా కంచేలను తొలగించిన ఆరుగురుపై దేవస్థానం అధికారి ఎసిపి శిరీషా గారు స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారని తెలిపారు. మరలా ప్రభుత్వం మారిన వెంటనే

మిగతా 2లో

త్వరలో బస్టాండ్‌లో బేబీ ఫీడింగ్ రూంలు

–పాలిచ్చే తల్లులకు ప్రత్యేక గది అవసరం :జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, జులై 29, మేజర్‌న్యూస్: పాలిచ్చే తల్లులకు ప్రత్యేకగది అవసరమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సోమవారం రోజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమానికి వచ్చే పాలిచ్చే తల్లులకు, మహిళలకు, జిల్లా పరిషత్ లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఉపయోగపడేలా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రత్యేకంగా ఒక గదిని ఏర్పాటు చేశారు. సోమవారం జిల్లాపరిషత్ సమావేశ మందిరం ప్రక్క గదిలో ఏర్పాటు చేసిన గదిని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లల జననాల రేటును పెంచడానికి మరియు ఆడపిల్లలను రక్షించడానికి, బేటీ బచావో బేటీ పడావో కింద బేబీ ఫీడింగ్ రూమ్‌లను తెరవడం జరిగిందన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పంచాయతీ

మిగతా 2లో

జిల్లా కలెక్టర్‌ను కలిసిన

ఐటీడీఏ పీవో మాధవన్

పార్వతీపురం, జూలై 29, మేజర్‌న్యూస్: పార్వతీపురం నూతన ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారిగా ఎస్. సేధు మాధవన్ సోమవారం భాద్యతలు స్వీకరించిన అనంతరం పార్వతీపురంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐ టి డి ఎ ప్రాజెక్ట్ పరిధిలోని గిరిజానాభివృద్ధికి కృష చేయాలని కలెక్టర్ సూచించారు. ఇటీవల ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసిన విష్ణు చరణ్ బదిలీపై వెళ్లిన విషయం విదితమే. ఇంత వరకు జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక ఇన్ ఛార్జ్ పిఓ గా వ్యవహరించారు.

జిల్లా ప్రగతికి ప్రజల సహకారం కావాలి

–సహనంతో అధికారులు సమస్యల పరిష్కారం చేపట్టాలి –అర్జీదారులు సేవలతో సంతృప్తి చెందాలి –జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్

పార్వతీపురం, జూలై 29, మేజర్‌న్యూస్: జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాడానికి జిల్లా ప్రజల సహాయ సహకారాలు ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సెల్లార్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని సమస్యలతో మన దగ్గరకు వచ్చే దరఖాస్తుదారుల సమస్యను ఓపికతో వినాలని కలెక్టర్ అన్నారు. సమస్యను పరిష్కారించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎస్.సేధు మాధవన్, ఆర్డీవో కె. హేమలత తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 154 అర్జీలు రాగా పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అర్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పార్వతీపురం డివిజన్ పరిధిలో 25 మంది రైతు కుటుంబాలు కలిసి కర్షక మహర్షి వ్యవసాయ మరియు అనుబంధ ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం (లిమిటెడ్) గా ఏర్పడియున్నామని, మా యొక్క కుటుంబాల జీవనాధారం నిమిత్తం కెజిబివి బాలిక విద్యాలయాలకు పార్వతీపురం డివిజన్ పరిధి లో కూరగాయలు, పండ్లు, పాలు, చికెన్, గుడ్లు సరఫరా చేయుటకు అనుమతించి, మా యొక్క రైతు సంఘం కుటుంబాలకు జీవనాధారం కల్పించాలని కర్షక మహర్షి వ్యవసాయ మరియు అనుబంధ ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం ప్రెసిడెంట్ బి.వెంకటరమణ అర్జీ అందజేశారు. జియ్యమ్మవలస మండలం పెదబుడ్డిడి పంచాయితీ లో ఉపాధి హామీ పథకం అమలులో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయి లో విచారణ జరిపించి భాద్యులపై చర్యలు తీసుకోవాలని ఆర్.సత్యనారాయణ దరఖాస్తు చేశారు. కొమరాడ మండలం కొమరాడ గ్రామంలో అర్%డ%బి మెయిన్ రోడ్డు లో ఉన్నటువంటి కాలువలు మరియు వర్తకులు వేసినటువంటి షెడ్లను పరిశీలించి, అక్రమంగా వేసియున్నటువంటి షెడ్లను షాపులను వెంటనే తొలగించి, కాలువలో నీరు వెళ్లినట్లు, కాలువలు పైన ఎటువంటి షెడ్లు గాని షాపులు గాని లేకుండా పూర్తి పరిష్కారం చూపించాలని ఎస్.సింహాచలం కోరారు. సీతానగరం మండలం జోగంపేట పేరెంట్స్ మా యొక్క పిల్లలు కస్తూరాభాగాంధీ హాస్టల్లో జోగంపేటలో చదువుతున్నారని, హాస్టల్లో భోజనం ఏమాత్రం రుచిగా గాని, తినడానికి అనుకూలంగా లేదని, భోజనంలో సుంకు పురుగులు మరియు తెల్లని పురుగులు ఉంటున్నాయని, కావున భోజనం రుచిగా తినడానికి అనుకూలంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని, గర్ల్స్ హాస్టల్ ఎదురుగా ఉన్న ఎస్టీ బాయ్స్ హాస్టల్ నుండి ఆడపిల్లలను డిస్టర్బ్ చేస్తున్నారని పేరెంట్స్

మిగతా 2లో

అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ

–పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి –నైపుణ్యకమిటీ సమావేశంలో జెసి కార్తీక్

విజయనగరం, జులై 29, మేజర్‌న్యూస్: స్థానిక అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ సూచించారు. తద్వారా స్థానికంగానే ఉపాధి లభిస్తుందని ఆయన అన్నారు. జిల్లా నైపుణ్య కమిటీ సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగింది. సంకల్ప్ కార్యక్రమం గురించి ముందుగా డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. నైపుణ్య శిక్షణలో భాగంగా అకడమిక్, నాన్ అకడమిక్, ఉద్యోగాల కల్పన అంశాలను జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి గోవిందరావు తెలిపారు. ఎపిఎస్ఎస్‌డిసి, ఎస్‌బిఐ-ఆర్‌శెట్టి, సీడాప్, నైరేడ్, జనశిక్షణా సంస్థాన్, ఎన్ఏసి తదితర సంస్థలు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలు, కల్పిస్తున్న ఉద్యోగాల గురించి ఆయా సంస్థల ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా జెసి కార్తీక్ మాట్లాడుతూ, వాస్తవిక అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా శిక్షణ ఇవ్వడం ద్వారా యువతకు ఉపాధి కల్పించాలని సూచించారు. దీనివల్ల స్థానిక అవసరాలు తీరడమే కాకుండా, స్థానికంగానే వారికి ఉపాధి లభిస్తుందన్నారు. ప్రస్తుతం వారు పనిచేస్తున్న లేదా ఆసక్తి ఉన్న అంశంలోనే మరింత నైపుణ్యాన్ని సాధించేవిధంగా శిక్షణ ఇస్తే ఎక్కువ ప్రయోజనం ఉంటుందన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణం జోరుగా జరుగుతోందని, ఇక్కడ సేవారంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ లభించే

మిగతా 2లో

కాలుష్య రహిత నగరంగా

విశాఖను తీర్చిదిద్దుదాం

నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

2 లో

విలేకరులు కావలెను

బడుగు, బలహీన వర్గాల ఐక్యతాగళాన్ని 'కలం'తో వినిపిస్తూ..
సంచలన దినపత్రికగా వెలుగొందుతున్న
నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు విలేకరులు కావలెను.
ఉమ్మడి విశాఖ జిల్లాలో ఖాళీగా వున్న మండలాల్లో పనిచేసేందుకు
ఆసక్తి కలిగిన అభ్యర్థులు కావలెను.

ఖాళీగా వున్న మండలాలు ఇవి...
గాజువాక, ములగాడ, పెదగంట్యాడ, అగనంపూడి,
లంకెలపాలెం, అచ్యుతాపురం, నక్కపల్లి, ఎస్ రాయవరం,
మాకవరపాలెం, కొయ్యూరు, నాతవరం, చింతపల్లి
ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంప్రదించాల్సిన నెంబర్లు:
7207720737, 7013546540,
9848238376

సూర్య
డోర్ నెం. 50-109-4, ఈనాడు పాత కార్యాలయం గేటు ఎదుట రోడ్డు
సీతమ్మధార, విశాఖపట్నం- 530013

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

విశాఖపట్నం, జులై 29, మేజర్‌న్యూస్: కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చి దిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి విజ్ఞప్తి చేశారు.

సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆదర్శం గా నిలిచారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతుందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

సమస్యలు పరిష్కరించి ప్రగతిని సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రద్ధ, అంకిత భావంతో పనిచేసి జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలని అన్నారు. ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. పనిచేద్దాం - లక్ష్యాలు సాధిద్దాం అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, జిల్లాలో దృష్టి సారించాల్సిన అంశాలపై శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న సమస్యలను అధిగమించి, ప్రగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు,

భూ వివాదాలు తదితరాలకు సంబంధించి అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ వారికి అర్జీలు సమర్పించారు. మీకోసం ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో కెఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ సుదర్శనదొర, ఐసిడిఎస్ పిడి శాంతిశ్రీ, డిఎంఅండ్ హెచ్ఓ డా బి. మీనాక్షి, డిసిహెచ్ఎస్ డా రాజ్యలక్ష్మి, ఎస్సి కార్పొరేషన్ ఇ.డి గడెమ్మ, వెనుకబడిన తరగతులు సంక్షేమ అధికారిణి అనురాధ, విభిన్న ప్రతిభవంతుల అధికారిణి కవిత తదితరులు పాల్గొన్నారు. డ్వామా పి.డి చిట్టి రాజు, జిల్లా ఉద్యాన అధికారి ఆర్.వి ప్రసాద రావు, ఎల్డిఎం సూర్య కిరణ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దేవస్థాన భూముల ఆక్రమణలను అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

నేడు దురాక్రమంగా కాజేయాలనే ఉద్దేశంతో 27 వ తేదిన జెసిబి నెంబర్ (ఎపి 05 సిహెచ్ 6729)తో సదరు భూమిని చదును చేస్తూ దేవస్థానం ఏర్పాటు చేసిన కంచెను, హెచ్చరిక బోర్డులను తొలగించి ఆక్రమించడానికి ప్రయత్నం చేశారన్నారు. ఈ భూములకు రక్షణ కల్పించాలి. ఆక్రమించడానికి ప్రయత్నించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం, దేవాదాయశాఖ అధికారులును ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమస్యపై రెండు రోజుల నుండి అనకాపల్లి తీవ్ర చర్చలు జరుగుతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ఇంతవరకు ఈ భూములపై ఎటువంటి ప్రకటన చేయలేదన్నారు. వాళ్ళ మౌనాన్ని చూస్తే వాళ్ళ పాత్రపైన అనుమానించవలసి వస్తుందన్నారు. అనకాపల్లి ప్రజానీకం ఈ భూమి ఆక్రమణపై తీవ్ర ఆవేదన, ఆందోళన చెందుతున్నారని, వారి ఆందోళన తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం భూములకే రక్షణ లేకపోతే పేద, మధ్యతరగతి వారి భూమికి ఏమి రక్షణ ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొద్దిమంది పెద్దలు, రాజకీయ నాయకులు అధ్వర్యంలో ప్రభుత్వ, దేవదాయ స్థలాలు ఆక్రమణలకు గురౌతున్నాయని, తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ని కలిసి వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ స్పందిస్తూ దేవాలయ అధికార్లను పిలిసి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, మండలం కార్యదర్శి గంటా శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, అల్లు రాజు, మండలం కమిటీ సభ్యులు కాళ్ళతేలయ్య, గంటా సుభాషిణి, జిల్లా నాయకులు గండి నాయిన బాబు, డి.డి.వరలక్ష్మి, దళిత బహుజన యూనియన్ కన్వీనర్ కొల్లి సత్యారావు, డి.శ్రీనువాసరావు, కె.ఈశ్వరరావు, పి.చలపతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రగతికి ప్రజల సహకారం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

వినతి పత్రం సమర్పించారు. పాచిపెంట మండలం డోనిసర్రివలస గ్రామంలో సుమారు 15 సంవత్సరాల నుండి నివసిస్తున్నామని, గ్రామంలో పోడు భూములును ఐదు సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, అటవీ హక్కులు చట్టం ద్వారా మేము సాగు చేసుకుంటున్నా పోడు భూములకు సర్వే జరిపించి పట్టాలు మంజూరు చేయాలని ఎస్. లచ్చయ్య, ఇతరులు దరఖాస్తు అందజేశారు. కురుపాం మండలం సాకి గ్రామానికి చెందిన బిడ్డిక. వెంకట్రావు మా తండ్రి గారు మరణించిన కారణంగా మా తండ్రి గారి పేరు మీద ఉన్న జిరాయితి భూమిని నా పేరు మీద ఆన్లైన్ చేయాలని కోరారు. కురుపాం మండలం పెద గర్జ గ్రామానికి చెందిన నిమ్మల వాణికుమారి ప్రభుత్వ వసతి గృహంలో పనిచేస్తూ తన తల్లి మృతి చెందిందని తండ్రికి కుటుంబానికి ఎటువంటి ఆదాయం లేకపోవడంతో జీవనం కష్టసాధ్యమవుతుందని తల్లి యొక్క ఉద్యోగాన్ని ఇప్పించి ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు ఇదే విషయమై గతంలో కూడా పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఫలితం లేకపోయిందని కొత్తగా వచ్చిన ప్రభుత్వం అయినా తన కుటుంబాన ఆదుకుంటాదన్న ఆశతో ఈ మరోమారు వచ్చి అభ్యర్థించినట్లు తెలిపారు. ర్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ.సత్యనారాయణ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా బి. సి వెల్ఫేర్ అధికారి ఎస్. కృష్ణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పి. డి. రామచంద్ర రావు , జిల్లా ప్రణాళికా అధికారి పి. వీర్రాజు, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, డి. ఆర్. డి. ఏ పి. డి వై. సత్యం నాయుడు, జిల్లా విద్యా శాఖాధి కారి జి.పగడాలమ్మ, జిల్లా పంచాయతీ ఇంగనీరింగ్ అధికారి కృష్ణాజీ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కె. విజయ పార్వతి, జిల్లా ఐ. సి. డి. ఎస్ పి డి ఎమ్. ఎన్. రాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. శివ ప్రసాద్, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ఎస్.డి. నాయక్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చోడవరంలో ఘనంగా శిక్ష సప్తహ శుభదిన్ భోజన కార్యక్రమం

విద్యార్థులకు విలువైన పుస్తకాలు పెన్నలు అందజేసిన భోజన దాత

నరసన్నపేట, జూలై 29, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం చోడవరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం ప్రధానోపాధ్యాయులు శ్రీమతి రాజాపు ధమయంతి అధ్యక్షతన గ్రామ ప్రతినిధులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడమైనది.శిక్షా సప్తహ కార్యక్రమం చివరి రోజు సామాజిక భాగస్వామ్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభదిన్ భోజన్ దాత అడపా రజినీకాంత్ గ్రామ సర్పంచ్ ప్రతినిధి అడపా రవి అందించిన ఆహార పదార్థాలతో శుభదినం భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు మా ఆర్థిక సహాయ సహకారాలు ఎప్పుడూ పాఠశాలకు ఉంటాయని హామీ ఇచ్చారు . విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు అందజేస్తూ శుభదినం భోజనాలకు మొత్తంగా తమ సొంత నిధులుతో 16 వేల రూపాయలు ఖర్చు చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలు చదువు కోసం ఇటువంటి కార్యక్రమాలు ఏవైనా ఉంటే మేము తప్పనిసరిగా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజాపు దమయంతి, ఉపాధ్యాయులు జి శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది అంగనవాడి సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. ముఖ్యముగా విద్యార్థులు తల్లిదండ్రులు ఎస్ఎంసి సభ్యులు ఈకో క్లబ్ సభ్యులు యూత్ 200 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమం రజనీకాంత్ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థికి 300 రూపాయలు విలువ చేసే పుస్తకాలు పెన్నులు, పెన్సిళ్లు ఇచ్చారు. అడపా రవి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలలో వలన ప్రజలతో పాఠశాలకు మంచి సత్సంబంధాలు ఏర్పడతాయని అన్నారు.

జీవీఎంసీ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 116 వినతులు

నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (%్ర+=్ర%) కు 116 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కమీషనర్ పి.సంపత్ కుమార్ తో కలిసి ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం లో జివిఎంసికి సంబంధించి 116 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగినదని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 16, 3వ జోన్ కు 25, 4వ జోన్ కు 19, 5వ జోన్ కు 12, 6వ జోన్ కు 06, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 27 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగమునకు 01, రెవెన్యూ విభాగమునకు 08, ప్రజారోగ్య విభాగమునకు 11, పట్టణ ప్రణాళిక విభాగమునకు 58, ఇంజినీరింగు విభాగమునకు 27, ఉద్యాన వనం విభాగమునకు 02, యు సి డి విభాగానికి 09 కలిపి మొత్తంగా 116 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముందుగా జీవీఎంసీ కమిషనర్ మీటింగ్ హాల్ ఆవరణలో పలు సమస్యలపై ఫిర్యాదులతో వచ్చిన దివ్యాంగులైన కొంచాడ శ్రీకాంత్ తన కుటుంబ పోషణకు ఏదైనా పని కల్పించాలని, నిమ్మల అప్పలరాజు తన కుటుంబం తో నివసించేందుకు గృహాన్ని మంజూరు చేయాలనే వినతిపత్రాలను కమిషనర్ స్వయంగా వారి వద్దకు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకుని పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. అలాగే ఇకపై ప్రతిరోజు పని దినాలలో సా.గం.4.00 ల నుండి గం.5.00 ల వరకు ప్రజలు కమీషనర్ ను జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని ఆయన చాంబరు లో నేరుగా కలిసి తమ ఫిర్యాదులు తెలియపరుచుకోవచ్చునని కమీషనరు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కమీషనర్లు డా.వై.శ్రీనివాసరావు, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజినీరు పి.రవిక్రిష్ణం రాజు, చీఫ్ సిటీ ప్లానరు బి.సురేష్ కుమార్, ప్రధాన వైద్యాదికారి డా.నరేష్ కుమార్, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ %ఉ% ఎ.ఓ మల్లికాంబ, అందరు పర్యవేక్షక ఇంజినీర్లు, యుసిడి పి.ఓ డి.లక్ష్మి, డిపిఓ చంద్రిక, సివిఒ డా.ఎన్.కిషోర్, ఎసిపి లు, ఆర్.పి.ఒ హనుమంతురావు, యుసిడి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద సంస్థలో అన్నదానం, వస్త్ర దానం

విశాఖపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్: విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ట్రాఫిక్ డిపార్ట్మెంట్లో గోవాడ రాజేంద్ర వరప్రసాద్ రావు ట్రాఫిక్ మేనేజర్ గా రిటైర్మెంట్ అయిన సందర్భంగా, గీతా మకరందం సంస్థ సభ్యులు శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, వస్త్ర దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మసేను, నక్క అప్పారావు మొదలైన వారు పాల్గొన్నారు.

త్వరలో బస్టాండ్‌లో బేబీ ఫీడింగ్ రూంలు

(మొదటి పేజీ తరువాయి)

రాజ్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. శ్రీకాకుళం, టెక్కలి, పలాస, నరసన్నపేట ఆర్టీసీ బస్టాండ్‌లో బేబీ ఫీడింగ్ రూంలు త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారంరోజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే పాలిచ్చే తల్లులకు, మహిళలకు, జిల్లా పరిషత్‌లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రత్యేకంగా ఒక గదిని ఉన్నట్లు అందరికీ తెలిసేలా సూచిక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. చిన్న పిల్లలకు తల్లులు పాలిచే గది ఏర్పాటుచేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమద్ ఖాన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతి రావు, డిఆర్డిఎ, పి.డి కిరణ్, సిఈఓ జిల్లా పరిషత్ వెంకటేశ్వర రావు, ఐసిడిఎస్ పిడి శాంతిశ్రీ, డిఎంఅండ్ హెచ్ ఓ డా బి. మీనాక్షి, డిసిహెచ్ఎస్ డా రాజ్యలక్ష్మి, ఎస్ సి కార్పొరేషన్ ఇ.డి గడెమ్మ, వెనుకబడిన తరగతులు సంక్షేమ అధికారిణి అనురాధ, విభిన్న ప్రతిభవంతుల అధికారిణి కవిత తదితరులు పాల్గొన్నారు.

అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉందని, వారి అవసరాన్ని తెలుసుకొని శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించాలని సూచించారు. జిల్లాలోని పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించేవిధంగా పరిశ్రమల శాఖ కృషి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా వివిధ ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని, యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. శిక్షణ, ఉపాధి కల్పనలో దివ్యాంగులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని జెసి కోరారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గోవిందరావు, నాబార్డు డిడిఎం నాగార్జున, మోప్మా పిడి సుధాకరరావు, పశు సంవర్ధకశాఖ జెడి డాక్టర్ వైవి రమణ, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, మత్స్యశాఖ డిడి నిర్మలాకుమారి, జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.అరుణ, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ టివి గిరి, వివిధ శిక్షణా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అందుబాటులో 1138 మెట్రిక్ టన్నులు ఎరువులు

-రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదు
-వ్యవసాయశాఖాధికారి శ్రీనివాసరావు

మక్కువ, జూలై 29, మేజర్‌న్యూస్: మండల ములోగల ఎరువుల దుఃఖానాలలో, రైతు సేవా కేంద్రాల్లో మొత్తం 1138 టన్నులు ఎరువులు అందుబాటులో వున్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని మండల వ్యవసాయశాఖాధికారి బొత్స శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా 520 యంటీయస్, డిఏపి 125 యంటీయస్, మురటే అఫ్ పోటాష్ (యంఓపి) 74 యంటీయస్, కాంప్లెక్స్ ఎరువులు 154 యంటీయస్, సింగల్ సూపర్ ఫాస్ఫెట్ 127 యంటీయస్తో కలిపి 1000 యంటీయస్లు ఉండగా, రైతూసేవా కేంద్రాల్లో యూరియా 70 ఎంటియస్, డిఏపి 56 యంటీయస్, కాంప్లెక్స్ ఎరువులు 12 ఎంటియస్లతో మొత్తము 138 వున్నాయన్నారు., ప్రైవేట్ డీలర్స్ వద్ద, రైతుసేవా కేంద్రాల్లో కలిపి మొత్తము 1138 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో వున్నందున, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అలాగే ప్రైవేటు డీలర్స్ ఎవరైనా ఎరువులను రైతులకు అధిక ధరలకు అమ్మినట్లయితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు.

పరిశుభ్ర పార్వతీపురానికి కట్టుబడుదాం

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

పార్వతీపురం, జులై 29, మేజర్‌న్యూస్: పరిశుభ్ర పార్వతీపురానికి కట్టుబడి ఉండి ఆరోగ్యకర వాతావరణాన్ని వార్డుల్లో ప్రధాన రహదారిలో కల్పించే విధంగా అధికారులు తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహాయ సహకారాలు కూడా ఎంతో అవసరమని పార్వతిపురం పురపాలక సంఘ కమిషనర్ కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బంధం వారి వీధి మెయిన్ రోడ్డు ప్రాంతాలలో జరుగుతున్న సామూహిక పారిశుద్ధ్య పనులను ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల కాలువలలో అవుట్లెట్ పరిస్థితి గమనించి తగు చర్యలు నిమిత్తం సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలో 1,2,3,4,13,14 వార్డుల పరిధిలో గల మైనర్ డ్రైన్ పుడికల తీసివేత పనులతో పాటు యాంటి లార్వా స్ప్రేయింగ్, ఇతర పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ మురళి, ఏయస్ఓ వీరు నాయుడు, హెల్త్ అసిస్టెంట్ రామారావు, శానిటేషన్, ఎమినిటి, హెల్త్ సెక్రటరీలు శివ, సంతోష్ , నాగమణి ,వార్డు కౌన్సిలర్ శివ కుమార్ పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ ఉచిత మెగా వైద్య

శిబిరానికి విశేష స్పందన

-వైద్యం, శస్త్ర చికిత్సల్లో రాయితీ
-విశ్వం హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ నితీష్ నేమాని

విశాఖపట్నం, జులై 29, మేజర్‌న్యూస్: విశ్వం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సౌజన్యంతో మురళీనగర్ వాకర్స్ క్లబ్ నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 236 మంది స్థానికులు ఈ బిరంలో పాల్గొని ఈసీజీ, ఎముకల సాంద్రత (బీఎండీ), మధుమేహం, రక్తపోటు తదితర పరీక్షల్ని ఉచితంగా చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఎండీ, ప్రముఖ ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యులు డాక్టర్ నితీష్ నేమాని ప్రసంగిస్తూ ఆహారంలో తాజా కూరగాయలు, పండ్లను తినాలని, తగినంత నీటిని తాగాలని, రోజూ వ్యాయామం చేస్తూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. వ్యాధి సోకిన వ్యక్తులకు దూరంగా ఉండడం ద్వారా ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షించుకోవచ్చనీ, వర్షాకాలం వైరల్ జ్వరాలు, సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ కోసం తక్షణమే వైద్యుల్ని సంప్రదించాలని కోరారు.

రాయితీ వైద్యం

ఎటువంటి శస్త్ర చికిత్సకైనా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తమ వద్ద సీజీహెచ్ఎస్ కార్డు కలిగిన వారికి రాయితీ ఇస్తామని నేమాని ప్రకటించారు. శిబిరంలో ఉదరకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎస్‌కే జమీర్ అహ్మద్, కీళ్ల వ్యాధి నిపుణులు డాక్టర్ పీవీవీ. సత్యనారాయణ రెడ్డి, సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ టి.రవికుమార్, డాక్టర్ ఎం.కుసుమ సేవలందించారు. ఆల్బా థ్రెడ్ పర్యవేక్షణలో కె. ప్రభాకర్, పీఎన్ రాజు, ప్రసన్న కుమార్, రాజబాబు, హెచ్ఆర్ తులసి, రాజీవ్, నరసింహ రాజు, కీర్తి, శ్రీధర్, సాయికుమార్, జయరాజ్, వాణి, దివ్య, రేవతి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. సంఘం పూర్వాధ్యక్షులు ఎన్.బుచ్చయ్య, ఆర్.సత్యనాథం, కె.ద్వారకానాథ్, వైశాఖీ పార్క్ అధ్యక్షులు సనపల వరప్రసాద్, వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సీహెచ్ శ్రీనివాసరాజు, కార్యవర్గ సభ్యులు వైద్యుల్ని ఘనంగా సత్కరించారు.

వీధులు, రోడ్లు, కాలువలు నిత్యం శుభ్రపరచండి

-వ్యాపార ఆక్రమణలు తొలగించండి
- జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్

విశాఖపట్నం, జులై 29: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల వీధులు, రోడ్లు, కాలువలు నిత్యం పరిశుభ్రపరచాలని, వీధులలో, రోడ్లపై వ్యాపార ఆక్రమణలను వెంటనే తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జోన్-4 , 35 వార్డులో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు తో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో 35 వార్డులో దుర్గాలమ్మ గుడి జంక్షన్ నుండి, ఆయిల్ మిల్ రోడ్డు, ప్రసాద్ గార్డెన్స్, ఇందిరా ప్రియదర్శిని స్టేడియం రోడ్డు ప్రాంతం, రామకృష్ణ థియేటర్ జంక్షన్, జనతా కాలనీ, గాజుల వీధి, పోలీస్ బ్యారెక్స్ జంక్షన్ వరకు వీధులు, రోడ్లు, కాలువలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ఆయా ప్రాంతాలలో వీధులను, రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు ఎక్కువ సాగుతుండడం వలన కాలువలలో చెత్త పేరుకుపోతుందని, నివాసితులు అనారోగ్యానికి గురవుతున్నారని, ఎక్కువగా స్క్రాప్ షాప్ లు, స్టేడియం ఎదురుగా ఉన్న జీవీఎంసీ షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు రోడ్లను ఆక్రమిస్తున్నారని, పలుచోట్ల మర మత్తుకు గురైన కాలువలను పునర్నిర్మించాలని, ఫుట్ పాత్ లను ఏర్పాటు చేయాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేయగా కమిషనర్ స్పందిస్తూ తప్పకుండా చర్యలు చేపడతానన్నారు. అనంతరం పలు ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్ రోడ్లపై, వీధులలో, నివాసిత ప్రాంతాల్లో పశువులను పెంచరాదని, వెదురు, స్క్రాప్, ఇతర వ్యాపారాలను, ఓల్ సేల్ ఫ్రూట్ మార్కెట్ సమీపంలో అధికంగా ఉన్న వ్యర్థాలను గమనించి వాటిని వెంటనే తొలగించి పరిశుభ్రపరచాలని.., వీధులు, రోడ్లు, కాలువలు ఎక్కువగా వ్యాపారాల ఆక్రమణకు గురయ్యాయని వాటిని తొలగించి,నోటీసులు జారీ చేస్తూ అపరాద రుసుములు వసూలు చేయాలని, వార్డులో నిత్యం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ప్రసాద్ రావుకు కమిషనర్ ఆదేశించారు. ప్రసాద్ గార్డెన్స్ లో ఉన్న కమ్యూనిటీ టాయిలెట్ ను పరిశీలించి నిత్యం పరిశుభ్రపరచాలని కేర్ టేకర్ కు ఆదేశించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం కు ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతంలో నిర్మిస్తున్న "అన్నా క్యాంటీన్" పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ పి.వి.వి సత్యనారాయణ రాజుకు కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం. దామోదర్ రావు, ఇ ఇ సంతోషి, ఏసిపి ఝాన్సీ లక్ష్మి, టిపిఓ వినయ్ ప్రసాద్, డి ఇ ఇ వెంకటేశ్వరరావు, ఏ ఎం ఓ హెచ్ రాజేష్, శానిటరీ సూపర్ వైజర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

'రెడ్ బుక్'లో తొలిపేరు..

బెంబేలెత్తుతున్న కన్నపరాజు

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్‌పోర్టులో టీడీపీ అధినేత చంద్రబాబును నగరంలోకి రానీయకుండా కేకే రాజు చేసిన దుశ్చర్యను నగర ప్రజలు మర్చిపోలేరు. జనసేనాని పవన్ కల్యాణ్ విశాఖ రాక సందర్భంగా కేకే రాజు రెచ్చిపోయిన తీరును జనసైనికులు ఇప్పుడు మననం చేసుకుంటున్నారు. పోలీసుల్ని తన సొంత మనుషుల్లా వాడుకుని ర్యాలీ ముందుకు సాగకుండా చూడడం, విద్యుత్ సరఫరా నిలిపివేయించడం వంటివ

మున్సిపల్‌హై స్కూల్‌లో శుభదినభోజనం

భీమునిపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్: మున్సిపల్ హై స్కూల్, 18వ వార్డ్ ,భీమునిపట్నం నందు శిక్ష సప్తాహ చివరిరోజైన సోమవారం శుభదిన్ భోజనము (తిథి భోజనం) పాఠశాలలో దాతలు సహాయంతో ఏర్పాటు చేయడం జరిగింది. సుందరమ్మ రామన్న చెట్టి వెల్ఫేర్ ట్రస్ట్ (ఎస్ ఆర్ సి) చైర్మన్ చెట్టి అశోక్ చక్రవర్తి విద్యార్థులందరికీ అరేబియన్ డేట్స్ డొనేట్ చేశారు. స్వచ్ఛంద ఉపాధ్యాయులు గుర్రాల పందరినాథ్ డ్రై ఫ్రూట్స్ విద్యార్థులకు డొనేట్ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అరటి పళ్ళు డొనేట్ చేశారు. దాతల సహకారంతో విద్యార్థులకు రుచికరమైన భోజనంతో పాటు డ్రై ఫ్రూట్స్, డేట్స్, అరటిపళ్ళు అందజేయడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అంతా ఆహ్లాదకరంగా సంతోషంగా, పండగ వాతావరణం లో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నయీమ్, అల్లాడ శ్రీనివాసరావు, ఇమంది వెంకటరావు, రామకృష్ణ, వైవి రవికుమార్, సిఆర్పి వంశీ, క్లాస్ అసిస్టెంట్ మజ్జి సునీత మొదలైన వారు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్ సాయి

ఆరిలోవ, జూలై 29, మేజర్‌న్యూస్: ఆరిలోవ కాలనీ పాక గుడిసెల్లో ఉన్న పేదలకు ఆర్ఎంపీ డాక్టర్ సాయికుమార్ అక్కడ ఉన్న ప్రజలు అనారోగ్యంతో బాధపడడం చూసి స్వయంగా ఆయనే ఆహారాన్ని తినిపించారు. జ్వరానికి సంబంధిత వైద్యం మందులు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 21సంవత్సరాల నుంచి పేదవాళ్ళకి తమ వంతు సహకారాలు అందిస్తామని చెప్పారు. పేదవాళ్ళకి ఒక పూట భోజనం పెట్టడం వల్ల సంతోషం ఎంతో గొప్పదని చెప్పారు. ఇవి అన్ని సత్య సాయి సేవ దళం ద్వారా నేర్చుకున్న అని గర్వంగా చెప్పారు . ప్రతి ఒక్కరూ పేదవాడు ఆకలి తీర్చడానికి ఒక పూట అయినా భోజనం పెట్టమని దాతలకు కోరారు.

కళాశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



దేవరాపల్లి, జులై 29, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పుస్తకాలు పంపిణీ చేశారు. జూనియర్ కళాశాల విద్యార్థి, విద్యార్థినులకు ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కళాశాల విద్యార్థులు మంచి విద్యాబుద్ధులతో పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి, తమ కళాశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ సోదరుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు, దేవరాపల్లి మండల పార్టీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు,ఎంపీటీసీ మొల్లి కృష్ణ మూర్తి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గోరుపోటు రామ్మూర్తి నాయుడు,చల్లా తాతయ్యలు , గుల్లిపల్లి మురళి, మండల అధికారులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

మండల సర్వసభ సమావేశం

-పాల్గొన్న శిశు, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి
-జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస్

మెంటాడ, జులై 29, మేజర్‌న్యూస్: మండల స్థాయి అధికారులు సర్పంచులు ప్రాదేశిక సభ్యులు సమిష్టి కృషి వలన గ్రామాలు అభివృద్ధి చేయగలవని గిరిజన శాఖ మంత్రి అన్నారు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు రెడ్డి సన్యాసినాయుడు అధ్యక్షతన సోమవారం జరిగింది ఈ సమావేశంలో అధికారులు ప్రగతి నివేదికలు చదివివెల్లడించగా కొందరు ప్రజా ప్రతినిధులు సర్పంచులు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు పార్టీలకతీతంగా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏ చిన్న విషయం ఉన్నా ప్రజాప్రతినిధులకు తెలియజేసి పరిష్కారం కొరకు పాటుపడాలని మంత్రి వెల్లడించారు గ్రామాలలో త్రాగునీరు సాగునీరు వైద్యం వంటి సమస్యలు ఉత్పాదం కాకుండా పరిష్కరించుకోవాలని జటిలమైన సమస్యలు ఏమైనా ఉంటే తన వద్దకు తీసుకొస్తే పరిష్కారం కొరకు పాటుపడగలనని తెలిపారు అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు సవన్మయంతో పనిచేసిన నాడు గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి పాటుపడిన వారు కాగలరని ఆ దిశగా అందరూ పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రమీల గాంధీ ఎంపీడీవో డిప్యూటీ తహసిల్దార్ వైస్ ఎంపీపీలు సారికి ఈశ్వరరావు దుర్గ జడ్పిటిసి లెంక సన్యాస అప్పలనాయుడు సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు సీఐ ప్రభాకర్ రావు ఎస్ ఐ బొడ్డు దేవి పోలీస్ సిబ్బంది ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకున్న చాపరాయి జలపాతం



దుంబ్రిగుడ, జూలై 29, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడ నం కారణంగా ఏజెన్సీ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసాయి. దీంతో చాపరాయి గెడ్డ పొంగి ప్రవహిస్తుండడంతో పర్యాటకులకు ఎటువంటి అవంచనీయ సంఘటన ప్రమాదాలు జరగకుండా ఉండేందుకుగాను ముందస్తు చర్యగా సంబంధిత ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చాపరాయి జలపాతంలో ప్రవేశాలను నిలుపుదల చేశారు. సుమారు వారం రోజులపాటు ప్రవేశాలను నిలుపుదల చేసి వర్షాలు తగ్గడంతో శనివారం నుంచి జలపాతం తెరిపించి పర్యాటకుల ప్రవేశాలను పునరుద్ధరించారు. అయినా సరే గెడ్డ ఉధృతి పూర్తిగా తగ్గకపోవడంతో లోపలికి ప్రవేశించిన పర్యాటకులు జలపాతం దగ్గరకు వెళ్లకుండా సిబ్బంది అప్రమత్తం చేస్తున్నారు.

తొందర్లోనే భీమిలి ప్రధాన రహదారుల విస్తరణ

-స్థలాలు కోల్పోయిన వారికి న్యాయం చేశాకే పనులు -భోగాపురం ఎయిర్ పోర్టు వచ్చాక శరవేగంగా అభివృద్ధి -భీమిలి మేనిఫెస్టో అమలుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులతో సమావేశం -ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్: తొందర్లోనే ప్రధాన రహదారుల విస్తరణ ఉంటుందని, ప్రజలు సహకరించి భీమిలి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. అధునికీకరించిన భీమిలి జోనల్ ఆఫీస్ ను మేయర్ గొలగాని హరి వెంకట కుమారితో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ నివాసాలు, స్థలాలు కోల్పోయే వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించిన తర్వాతే విస్తరణ పనులుంటాయని ప్రకటించారు. ప్రజలను చైతన్యం చేయడంలో పార్టీలకు అతీతంగా నాయకులందరూ కీలక భూమిక పోషించాలని సూచించారు. భీమిలి అంటే చాలా అందమైన టూరిజం ప్రాంతంగా దేశవ్యాప్త ఇమేజ్ ఉందని, ఎంతో ఊహించుకుని వచ్చిన వాళ్లు ఇరుకు రోడ్ల మీద తిరిగి నిరాశకు లోనవుతున్నారని తెలిపారు.

2026 మార్చిలో భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి మొదటి విమానం ఎగురుతుందని, అప్పటినుంచి భీమిలి అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. మెట్రో, బీచ్ కారిడార్ వంటి అధునాతన రవాణా సౌకర్యాలతో భోగాపురం, విశాఖపట్నం మధ్యనున్న భీమిలి శరవేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఊహించని మెజారిటీలను అందించిన విశాఖ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారని, ఇదే విషయాన్ని ఇటీవల ఉత్తరాంధ్ర పర్యటనకు వచ్చినప్పుడు ఎమ్మెల్యేలకు స్పష్టంగా చెప్పారని వివరించారు. మున్సిపల్ మంత్రి పి.నారాయణ కూడా తొందర్లోనే భీమిలి పర్యటనకు వస్తారని, ఆయనతో కూడా చర్చించి వివిధ పనులను చేపడతామన్నారు. భీమిలి అభివృద్ధి కోసం ప్రకటించిన మేనిఫెస్టో అంశాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తామని, దీని కోసం అన్ని విభాగాల జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలన్న సూచనకు జిల్లా కలెక్టర్ హరీంధిర ప్రసాద్ అంగీకరించారని చెప్పారు. నియోజకవర్గంలో ముఖ్యమైన సమావేశాల కోసం 200 మంది కూర్చునే సామర్థ్యం గల మీటింగ్ హాల్‌ను మధురవాడలో నిర్మిస్తామని వెల్లడించారు. రాష్ట్రం మొత్తం రీ సౌండ్ వచ్చేలా 92 వేల భారీ మెజారిటీ ఇచ్చిన భీమిలి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు. జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్, రామానాయుడు, విజయ్ బాబు, ఎస్.శ్రీనివాస్, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి, పిల్లా వెంకటరావు, గంటా అప్పలకొండ, దౌలుపల్లి కొండబాబు, అక్రమాని రామునాయుడు, కొప్పల ప్రభావతి, కొప్పల రమేష్, గంటా నూకరాజు, డి.ఎ.ఎన్.రాజు, గోపీరాజు, ఎన్.స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి ప్రభుత్వ తొలి ప్రాధాన్యం

-నాణ్యమైన విద్యా బోధన కోసం 16 వేల టీచర్ పోస్టుల భర్తీ -తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నత స్థాయికి చేరుకోవాలి -భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్: విద్యా రంగానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, అందులో భాగంగానే 16,347 టీచర్ పోస్టుల భర్తీ ఫైల్ పై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో భాగంగానే ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ పథకాన్ని పునరుద్ధరించామని వెల్లడించారు. భీమిలి జూనియర్ కాలేజీ విద్యార్థులకు సోమవారం ఉచిత టెస్ట్ పుస్తకాలు, నోట్ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2 లక్షల మంది విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందిస్తున్నామని, వైసీపీ ప్రభుత్వం అర్థాంతరంగా నిలిపివేసిన ఈ పథకాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో తిరిగి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. 2014-19 లో విద్యా శాఖ మంత్రిగా ఐ.ఐ. ఎం., పెట్రోలియం వంటి పది కేంద్రీయ విశ్వవిద్యాలయాలను రాష్ట్రానికి తీసుకువచ్చానని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య కీలకమని, భవిష్యత్ లక్ష్యాలను ఈ దశలోనే నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విజయం సాధించడానికి కష్టపడడం ఒక్కటే మార్గమని, ప్రణాళిక ప్రకారం శిక్షణ తీసుకుంటే అనుకున్నది సాధించవచ్చన్నారు. కాలేజీలో ఉన్న అబ్దుల కలాం ప్రతిమను రోజూ చూస్తున్న విద్యార్థులు ఆయన్ని ఆదర్శంగా తీసుకుని చదువుకు అగ్రస్థానం ఇవ్వాలన్నారు. ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులు గర్వ పడేలా చేయాలని, ఇదే కాలేజీ వేదిక మీద కూర్చుని భవిష్యత్ తరాలను నిర్దేశించే విధంగా ఎదగాలని హితబోధ చేశారు.

టెక్నాలజీని కెరీర్ కోసమే వాడండి

ఏ దేశానికైనా విద్యార్థులే అసలైన సంపదని, యువతే భవిష్యత్ భారతదేశానికి వెన్నెముక అన్నారు. మొబైల్, కంప్యూటర్ టెక్నాలజీని కెరీర్ కోసం వాడుకుని, బాధ్యత గల పౌరులుగా ఎదగాలని గంటా పిలుపునిచ్చారు. ప్రైవేట్ విద్యా సంస్థల కంటే ప్రభుత్వ విద్యాలయాల్లోనే ఉత్తమమైన టీచింగ్ ఫ్యాకల్టీ ఉంటుందని, తనతో పాటు అనేకమంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకున్నామని తెలిపారు. నూరు శాతం ఫలితాలు సాధించి కాలేజీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ సూర్యప్రసాద్, కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మండల విజయోత్సవ సభ విజయవంతం చేయండి

భీమిలి మండల పార్టీ అధ్యక్షులు డి. ఎ. ఎన్. రాజు

భీమునిపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్: భీమిలి మండలం టి. డి. పి. విజయోత్సవ సభ విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు డి. ఎ. ఎన్. రాజు కోరారు. సోమవారం భీమిలి టి. డి. పి. కార్యాలయం లో మండల పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డి. ఎ. ఎన్. రాజు మాట్లాడుతూ నేడు ఆనందపురం మండలం, పెద్దిపాలెం చెన్నా ఫంక్షన్ హాల్ లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విచ్చేస్తారన్నారు. విజయోత్సవ సభ ను విజయవంత చేసేందుకు పంచాయతీల నుంచి కార్యకర్తలు తరలి రావాలన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు విజయోత్సవ సభ అనంతరం డిన్నర్ పార్టీ కార్యకర్తలకు ఏర్పాటు చేశామన్నారు. భీమిలి జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పుడు మాట్లాడుతూ విజయోత్సవ సభకు కార్యకర్తలు తరలివచ్చి ఆనందం పంచుకోవాలన్నారు. అందరితో కలిసి ఉండాలని ఎమ్మెల్యే మండలాలు వారి విద్యుత్ సభలు ఏర్పాటు చేశారన్నారు. మాజీ జడ్పీటీసీ సరగడ అప్పారావు, ఎరబాల అనిల్ ప్రసాద్ విజయోత్సవ సభ ఏర్పాటు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు రామచంద్ర రాజు, మజ్జి వెంకట రావు, పరుశురాం, పతివాడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ ప్రజా వినతుల పరిష్కార వేదికకు13 వినతులు

విజయనగరం టౌన్, జూలై 29, మేజర్‌న్యూస్: సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా వినతుల పరిష్కార వేదిక నకు 13 వినతులు వచ్చాయి. పలువురు తమ సమస్యలను వెల్లడిస్తూ వినతి పత్రాలను నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు నకు అందజేశారు. ఆయా వినతుల పరిష్కారానికై సంబంధిత విభాగ అధికారులకు కమిషనర్ ఆదేశించారు.టౌన్ ప్లానింగ్ విభాగానికి 3 ,ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 4, శానిటేషన్ కు సంబంధించి 2, రెవెన్యూ సంబంధించి 2, హౌసింగ్ 1,

ఇతర సమస్య 1 చొప్పున వినతులు అందాయి. సిబ్బంది వినతులను స్వీకరించిన కమిషనర్ ఎంఎం నాయుడు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజల నుండి వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ అమ్మాజీ రావు, ఈఈ కే.శ్రీనివాసరావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయాల నుంచి బొత్స తప్పుకుంటే మంచిది

-మున్సిపల్ మంత్రిగా టీడీఆర్ కుంభకోణాలు -విద్యా మంత్రిగా బదిలీల కుంభకోణాలు -ఇలా బొత్స జీవితమంతా కుంభకోణాల మయమే -టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ హితవు

విశాఖపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి బొత్స సత్యన్నారాయణ రాజకీయాల నుంచి తప్పుకుంటే మంచిదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి బొత్స మాట్లాడిన మాటలు ఎవరికి అర్థం కావని, జగన్ తమ మాట వినడం లేదని స్వయానా బొత్స చెబుతున్నారని పేర్కొన్నారు. బొత్స ఉపాధ్యాయుల బదిలీలలో కొన్ని కోట్ల రూపాయలను వసూలు చేశారని, ఎక్కడికక్కడ పి ఏ లను పెట్టి ఉపాధ్యాయులు నుంచి డబ్బులు వసూలు చేసిన బొత్స ఇప్పుడు నీతి కబుర్లు చెబుతున్నారు అని ఎద్దేవా చేశారు. ఉపాధ్యాయులు నుంచి వసూలు చేసిన డబ్బులు వెంటనే తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. బొత్స గతంలో మున్సిపల్ మంత్రిగా ఉన్న సమయంలో టి డి ఆర్ ల కుంభకోణాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కుంభకోణాలు, టిడిఆర్ లపై ప్రభుత్వం విచారణ చేస్తుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖలో డ్రగ్స్ రవాణా, వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోయిందని ఆరోపించారు. ప్రభుత్వం మారడంతో వైసీపీ నాయకుల అక్రమాలకు అడ్డుకట్ట పడిందని చెప్పారు. వైసీపీ నాయకులు చేసిన పనులు అందరూ చేస్తారు అనుకోవడం తప్పు అని అన్నారు. రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో నుంచి బయటకు తీసుకురావడానికి చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారని, మున్సిపల్ శాఖ లో బొత్స అవినీతి ఎక్కువ కావడంతో ఆయన శాఖను మార్చారని, బొత్స రాజకీయాలు నుంచి తప్పుకుంటే మంచింది అని హితవు పలికారు సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గొంపా సత్యనారాయణ , జిల్లా మీడియా కోఆర్డినేటర్ కె గోపాల్ రెడ్డి పాల్గొన్నారు

శాంతి భద్రత కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే

మాజీ ఎమ్మెల్యే కడుబండి

కొత్తవలస, జూలై 29, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడే బాధ్యత ప్రభుత్వాన్ని దేనిని శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆయన అర్దన్నపాలెం సమీపంలో గల తన నివాసంలో పార్టీ శ్రేణులతో కలిపి సోమవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలు ఆకర్షితులై ప్రజలుఅధికారం కట్ట పెట్టారని. గతంలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చమని అయితే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే విధంగా ఎమ్మెల్యేలు మంత్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. గడచిన 45 రోజులలో రాష్ట్రంలో అరాచకాలు దాడులు ఎక్కువ అయ్యాయని ఈ విషయంపై ప్రజలకు తెలియజేసేందుకు ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసి ప్రజలకు తెలియజేశామని అన్నారు.. విజయనగరం జిల్లాలో అంతా సామరస్యగానే ఉన్నారని మిగతా జిల్లాలలో ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని అయితే అలాంటి జరక్కుండా ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు. మంత్రులు అధిష్టాన వర్గానికి వినిపించేలా సమాచారం అందించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ గొరపల్లి శివ. వైస్ ఎంపీపీ కర్రీ శ్రీను. వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు. మేజర్ పంచాయతీ సర్పంచ్చుచ్చ ఎర్రయ్య రామస్వామి.బొంతల వెంకటరావు. నాయకులు పెద్ది రెడ్ల శ్రీనివాసరావు.దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా

సీఎం చంద్రబాబు కృషి

- ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి
- మెజారిటీ సాధించిన వాకపల్లి గ్రామానికి సీఎం రమేష్ నగదు బహుమతి

దేవరాపల్లి, జూలై 29, మేజర్‌న్యూస్: గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించిన గ్రామాలకు లక్ష రూపాయలు నగదు బహుమతి అందిస్తానని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 500 మెజారిటీ వచ్చిన మండలంలోని వాకపల్లి గ్రామానికి ఎంపీ సీఎం రమేష్ సోదరుడు సురేష్ నాయుడు లక్ష రూపాయలను గ్రామ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలు గుర్తించి ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, డ్రైనేజీలను నిర్మిస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో మినరల్ వాటర్ ఇవ్వడానికి ఎంపీ సీఎం రమేష్ తో కలిసి పనిచేస్తామన్నారు. రైవాడ, కోనాం రిజర్వాయర్ల నుంచి మెరక ప్రాంతాలకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. మాడుగుల నియోజకవర్గంలో ప్రత్యేక ఎకనామిక్ జోన్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామన్నారు. గత ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన కూటమి కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బండారు, ఎంపీ సీఎం రమేష్ సోదరుడు సురేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడును గ్రామ కూటమి శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మాజీ జెడ్పిటిసి పోతల పాత్రు నాయుడు, శరఖాన సూర్యనారాయణ, చల్లా నానాజీ, కొమర బాబురావు, దొగ్గ దేముడుబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎలిశెట్టి పాత్రుడు, ఉప సర్పంచ్ దొగ్గ రమేష్, మాజీ సర్పంచ్ బుదిరెడ్ల అప్పారావు, మాజీ ఎంపీటీసీ పెనగంటి సింహాచలం నాయుడు, జనసేన నాయకులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, గుమ్మడి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ కమిషనర్‌కి వినత పత్రం అందజేసిన గంకల కవిత అప్పారావు

అక్కయ్యపాలెం, జూలై 29, మేజర్‌న్యూస్: జీవీఎంసీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పి.సంపత్ కుమార్ ను సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 48వ వార్డు కార్పొరేటర్, భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి వార్డులో గల పలు సమస్యలపై వినతి పత్రం అందజేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ 48వ వార్డు అంతా కూడ కొండవాలు ప్రాంతంతో కలిపి ఉండడం వలన వార్డులో అనేక రకాల సమస్యలు నెలకొని ఉన్నాయని ముఖ్యంగా వార్డులో వర్ష కాలం సమయంలో వచ్చే వరద నీరు దిగువకు వచ్చి ఇండ్లలోకి ప్రవేశించి ఇళ్ళు ధ్వంసం అవుతున్నాయని వర్షపు నీరు ప్రవాహం కొరకు వార్డు అంతటా వర్షపు నీరు ప్రవాహం అయ్యే చోట నిత్య అవసరాల ప్రస్తుతం ఉన్న నీలకంఠ నగర్ లో,జై భారత్ నగర్ లో,లాల్ బహదూర్ నగర్,ఇందిరా నగర్ -3లో గల ఇందిరా నగర్ ముఖ ద్వారం వద్ద డ్రైనేజీ కాలువ యొక్క నిర్మాణం వెడల్పుగా,కాలువ గోడలు తుపాను నీటి ప్రవాహానికి కొట్టుకుపోకుండా పెద్దదిగా నిర్మాణం చెప్పటాలని,వార్డులో గల కొండవాలు ప్రాంతం కావడంతో ఎక్కువ చీకటి ప్రాంతం కావడంతో తగిన వీధి దీపాలు లేకపోవడం వలన అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి.కావున గ్రామంలో సరిపడ్డ వీధి దీపాలు ఏర్పాట్లు చేయాలనీ,పేద ప్రజల కనీస అవసరాలు,వివాహాది శుభాకార్యాల కోసం కళ్యాణ మండపం నిర్మాణం చేయాలని,పలు చోట్ల నూతన సీసీ రోడ్లు,సిమెంట్ మెట్లు నిర్మాణం,సిమెంట్ కాలువలు నిర్మాణం చేపట్టాలని కోరారు సమస్యలు నేరుగా చూసి అభివృద్ధి పనులకు తక్షణమే సహకారం అందించి వార్డు ప్రజలు క్షేమం కోరుకు తక్షణమే పనులు అయ్యేలా సహకారం అందించాలని తెలిపారు.

బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్‌కు ఆత్మీయ సత్కారం

విశాఖపట్నం, జూలై 29, మేజర్‌న్యూస్: మధుసూదన నగర్ గ్రామ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు ఇరోతి ఈశ్వరావు కు ఆత్మీయ సత్కారం చేశారు. మధుసూదన్ నగర్ లో సోమవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఈశ్వరరావును శాలువాతో సత్కరించి మెమోంటో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు శ్రీ కలిమిరెడ్డి అప్పారావు మ

కళింగదళ్ రిజర్వాయర్ నుంచి
సాగునీరు విడుదల
ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రతి చేనుకు నీరు..
ప్రతి చేతికి పని అన్న సంకల్పంతో ప్రజల ముందుకు

పలాస, జూలై 29, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం తొలి శాసన సభ్యురాలు గౌతు శిరీష ఎన్నికల్లో చేసిన వాగ్దానాలకు కట్టుబడి గౌతు శిరీష పాలన మొదలు పెట్టారు. ఎన్నికల్లో ప్రతి చేనుకు నీరు...ప్రతి చేతికి పని అన్న సంకల్పంతో ప్రజల ముందుకు వెళ్ళిన ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం అనంతరం వంశధార సాగునీరు విడుదల చేసి ప్రజల మన్ననలు అందుకున్నారు. అదే వరుసలో మొదటి శాసనసభ సమావేశాలు అనంతరం గిరిజన గడ్డపై కళింగదళ్ నుండి 3600 ఎకరాలకు నీటిని విడుదల చేసి టిడిపి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని నిరూపించారు. అసెంబ్లీ సమావేశాలు ముగించుకొని నేరుగా కళింగదళ్ రిజర్వాయర్ కు చేరుకొని ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియాలో వైసిపి వారి ప్రేలపనలకు సమాధానం చెప్పనవసరం లేదని మన అభివృద్ధే వారికి సమాధానం అని పేర్కొన్నారు. ఐదేళు మంత్రిగా ఉండి చెయ్యలేని పని ఒక ఎమ్మెల్యేగా మంత్రి అచ్చన్నాయుడు సహకారంతో చేసి చూపించామని ఇది మాజీకి చెప్పపెట్టని వ్యాఖ్యానించారు. నాకు సన్మానాలు వద్దని మీరు ఇచ్చిన 40 వేల మెజార్టీ పెద్ద సన్మానమని తెలిపారు. నాన్న శివాజీ కృషితో నిర్మాణం అయిన ప్రతీ ప్రాజెక్టు ఆధునీకరణకు పాటుపడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి విఠల్, నీటిపారుదల శాఖ అధికారులు వెంకటరమణ, మధు, రుక్మిణి బిస్వాల్, మండల పార్టీ అధ్యక్షుడు భావన దుర్యోధన, తాతారావు,లింగరాజు, గార కృష్ణారావు, కర్రయ్య,రుద్రయ్య,నవీన్,చంద్రశేఖర్, బలరాం భిస్వాల్, సురేంద్ర మస్టర్,బాలకృష్ణ,కేశవరావు,ఈశ్వరరావు, గణపతి,శ్రీరామ్,తిరుపతి, మరియు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

పలాసలో దొంగతనాలు

పలాస, జూలై 29, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస కాశిబుగ్గ మున్సిపాలిటీ 20వ వార్డు శివాజీనగర్ పరిధి చుట్టుపక్కల వీధుల్లో గత కొద్ది రోజులుగా నూతన ఇంటి నిర్మాణాలు జరుగుతున్న ప్రదేశాల్లో ఇంటి సామగ్రిని ఇతర ఇతర విలువైన బోర్ మోటార్లు, ఎలక్ట్రికల్ వస్తువులు పైప్లు ఐరన్ గజాలు, టూ వీలర్ బైక్ లు, పెట్రోల్, ఏదేచ్ఛగా దొంగతనాలు, జరుగుతున్నాయి, కావున పోలీసు వారు ఈ ఏరియాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

విద్యార్థులకు స్వీట్లు బిస్కెట్లు పంపిణీ
-పంపిణీ చేసిన సి ఆర్ పి బోను రామకృష్ణ
-గొట్టివలస పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లు, స్వీట్స్ పంపిణీ

గరుగుబిల్లి, జూలై 29, మేజర్‌న్యూస్: శిక్షా సప్తాహ్ కార్యక్ర మంలో భాగంగా మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యా ర్థులకు స్వీట్స్ ,బిస్కెట్లు, పంపిణీ చేశారు. ఈమేరకు కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల సముదాయం సి ఆర్ పి బోను రామకృష్ణ విద్యార్థులకు సీట్లు, బిస్కెట్లు, పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సి ఆర్ పి బోను రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని ఇటు పాఠశాలకు అటు తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ప్రభుత్వ పాఠ శాలల్లో చదువుతున్న విద్యార్థు లకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఈ మేరకు విద్యార్థులు చక్కగా చదువు కోవాలని సి ఆర్ పి రామకృష్ణ కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను
నిలబెట్టుకున్న ఎంపీ సోదరుడు

కె కోటపాడు, జూలై 29, మేజర్‌న్యూస్: అనకాపల్లి పార్లమెంటు పరిధిలో గల మాడుగుల నియోజకవర్గ అభివృద్ధికి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ పూర్తి సహకారాలు అందిస్తారని సీఎం రమేష్ సోదరుడు సురేష్ నాయుడు అన్నారు. ఇటీవల ఎన్నికల్లో మాడుగుల ఇన్చార్జిగా పనిచేసిన ఎంపీ సీఎం రమేష్ సోదరుడు సీఎం సురేష్ నాయుడు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి మెజారిటీ వచ్చిన గ్రామాలకు తాను అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు సోమవారం మండలంలోని చంద్రయ్యపేట, ఆర్లి పంచాయతీలకు చెరో లక్ష చొప్పున రెండు లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి కార్యకర్తలు శ్రమించి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేశారని ప్రశంసించారు. అనంతరం మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకునే విషయంలో అటు ఎంపీ సీఎం రమేష్ లాగే ఆయన సోదరుడు సురేష్ నాయుడు కూడా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, మాజీ ఎంపీపీ సబ్బవరపు పుష్పవతి, రామానాయుడు, అప్పలనాయుడు, పూడి నారాయణమూర్తి,కసిరెడ్డి అప్పలనాయుడు, కొటాన ఈశ్వరరావు, డోకల నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

కల్వర్టు నుపరిశీలించిన ఇరిగేషన్ అధికారి,విజయ్ కుమార్

ఆనందపురం, జులై 29, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలంలో బంటుపల్లి గ్రామపంచాయతీ గోట్టుపల్లి కల్లాలు వద్ద టిడిపి నాయకులు బంటుపల్లి శ్రీనివాసరావు చొరవ తొ అద్వాన స్థితిలో ఉన్నటువంటి కలవర్టును ఇరిగేషన్ ,అధికారి విజయ్ కుమార్ ,పరిశీలించడం జరిగినది అనంతరం,ఈ కల్వర్టు ,నిర్మాణానికి,20 లక్షల వరకు ఖర్చుఅవుతుందని తెలిపారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని భరోసా కల్పించారు.

చిలకాం పాఠశాలలో తిధి భోజనాలు
-పాల్గొన్న ఎంపీటీసీ సత్తిబాబు, ఉపాధ్యాయులు రామ్మోహనరావు
-విద్యార్థులతో కలిసి భోజనాలు చేసిన సత్తిబాబు తదితరులు

గరుగుబిల్లి, జూలై 29, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలకాం గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం "శిక్షాసప్తాహ్" కార్య క్రమంలో భాగంగా తిది భోజనాలు కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు), గ్రామ పంచాయతీ సర్పంచ్ ద్వారపురెడ్డి గంగమ్మ, ఉపాధ్యాయులు కంచుమోజు రామ్మోహనరావు, మర్రాపు మహేష్, దాసరి శ్రీను, పళ్ళు మరియు, స్వీట్స్ దాత గుళ్ళ సూర్యనారాయణ, తదితరులు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభు త్వం పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని చెప్పా రు. ఈకార్యక్రమ%శీ%ను విజయవం తం చేసేందుకు దాతలు ముందుకు

రావడం అభినందనీయమని ఈసందర్భంగా సత్తిబాబు పేర్కొ న్నారు.

శ్యామాయవలస రేషన్ డిపో కొత్త వర్గానికే
-ఈ సారి కి సర్దుకు పోండి -పాత వర్గానికి సలహా
-ఖంగు తిన్న పాత టి.డి.పి కేడరు

మెరకముడిదాం, జూలై 29, మేజర్‌న్యూస్: మండలం లో గల శ్యామాయవలస గ్రామ పంచాయితీ రేషన్ డిపో వివాదానికి తెర పడింది. ఖాళీ గా ఉన్న ఈ రేషన్ డిపోకు . ఓల్డ్ తెలుగుదేశం నకు చెందిన మహిళా పొదుపు సంఘం పేరున మూడు రోజులు కిందటే ఆర్డర్స్ తెచ్చుకున్నారు. దీనికి మండల పార్టీ అధ్యక్షుడు పూర్తిగా సహకరించారు. అయితే ఆ ఆర్డరు మూడు నాళ్ళ ముచ్చటగానే మారింది. మండల పార్టీ అధ్యక్షుడుని ఏ శక్తి ప్రభావితం చేసిందో గానీ, మూడు రోజుల్లో ఆర్డర్ ను దగ్గర ఉండి అధ్యక్షుడు మరీ కేన్సిల్ చేయించారని ఒక వర్గం ఆరోపిస్తోంది. దగ్గరుండి ఆర్డరు ఇప్పించిన తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడే ఇలా చేయడం తో మండల తెలుగు దేశం కేడరు ఖంగు తింది. భవిష్యత్తు లో తమకూ ఇలానే జరుగు తుందేమో నని తలచుకొని భయపడి పోతున్నారు.ఇప్పుడే అసలు కథ మొదలైంది. ఈ విషయం తెలుసుకున్న ఇటీవల ఎమ్మెల్యే ఎన్నికలలో కొత్తగా చేరిన వర్గం రంగం లోకి దిగింది. ఆపరేషన్ మొదలు పెట్టినది. పార్టీ అధ్యక్షుడు పై ఒత్తిడి తెచ్చిరద్దు చేసుకున్న రేషన్ డిపోను తమ వర్గానికి వేయించు కొంది."ముందు వచ్చిన చెవులు కన్నా, వెనుక వచ్చిన కొమ్ములు వాడి" అన్న చందంగా కొత్త గా వచ్చిన వర్గానికి పార్టీ అధ్యక్షుడు సపోర్టు గా నిలుచినట్లు సమాచారం.ఈ కోణం లోనే పార్టీ అధ్యక్షుడు పాత వర్గానికి చెందిన కోటా ను కేన్సిల్ చేయించి కొత్త వారికి ఇవ్వ వలసినదిగా 28 తేదీ సాయంత్రం అధినాయకత్వానికి స్వయానా వెళ్లి చెప్పినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది.దీంతో తెల్లారే సరికి పాత వర్గం కు చెందిన కోటా రద్దుకు సిఫార్సులు,

కొత్త ప్రపోజల్ కు లైన్ క్లియర్ అయింది. దీంతో కొత్త వర్గానిదే శ్యామాయ వలసలో పైచేయి అయింది. ఇదిలా ఉండగా శ్యామాయవలస తెలుగు దేశం పార్టీ లో జరిగిన పరిణామాల తో మండలం లో గల పాత తెలుగు దేశం కేడరు అంతా బెంబేలెత్తిపోతుంది. ఇప్పుడు శ్యామాయవలసలో జరిగిన పరిస్థితి రేపు మన పంచాయితీలలో జరగదని గ్యారంటీ ఉందా! అన్న టెన్సన్ అన్ని పంచాయితీల్లో మొదలయింది.ఇది ఊహించు కోడానికే భయం వేస్తుందని కొందరు తెలుగు దేశం నాయకులు తమ గోడును వెళ్ళ బుచ్చారు. కొసమెరుపు ఏమిటంటే ఈ రేషన్ డిపో వివాదం ముగిసే సమయానికి మరో వివాదం మొదలైనట్లు బోగట్టా! మండలానికి కూత వేటు దూరం లో ఉన్న మరొక పంచాయితీలో నేడో , రేపో ఈ వివాదం బయట పడే అవకాసం ఉందని బోగట్టా! ఇప్పటికే రేషన్ షాపు నీకా,నాకా అని పాత, కొత్త వర్గాలు కీచులాడు కుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తోంది. ముప్పై రోజులకే ఇంత ముసలం పుడితే మున్ముందు ఇంకెన్ని ట్విస్ట్ లు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి మరి.

స్టైలెఎక్స్ ఫార్మాలో జరిగిన ప్రమాదంపై విచారణ చేయాలి
జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఫార్మాసిటీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు

పరవాడ, జూలై 29, మేజర్‌న్యూస్: ఫార్మసిటీలో స్టైల్ ఎక్స్ ఫార్మా లో జరిగిన ప్రమాదం పై సమగ్ర విచారణ చేసి యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కి ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. ఈ పరిశ్రమలో వరుస ప్రమాదాలకు నిలయంగా మారిందని భద్రతా ప్రమాణాలు పూర్తిగా గాలికి పదిలేసిందని ఈ పరిశ్రమలో గతంలో పెదగంట్యాడ మండలం మురుబై గ్రామానికి చెందిన కార్మికుడు మృతి చెందాడని అలాగే మరోప్రమాదంలో అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామానికి చెందిన కార్మికుడు మృతి చెందాడని ఇప్పుడు జరిగిన ప్రమాదంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కబీ రాజా సాహెూ మృతి చెందాడని ఈ ప్రమాదాలు అన్నింటిలోనూ యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదాలు జరిగాయని గని శెట్టి తన ఫిర్యాదు లో పేర్కొన్నారు వలస కార్మికుల చట్టం అమలు చేయడం లేదని ఈ ఎస్ ఐ,పి ఎఫ్ కనీస వేతనాలు చట్టం అమలకు నోచుకోవడం లేదని తెలిపారు. కబీ రాజా సాహెూకి ఎంత నష్టపరిహారం చెల్లించారు కూడా ఎల్లడించలేదని వలస కార్మికు ల్ని అత్యంత చులకనగా నిర్లక్ష్యంగా చూస్తున్నారని కార్మికులకు చనిపోయిన తగిన నష్టపరిహారం చెల్లించడం లేదని తెలిపారు.ఈ పరిశ్రమలో భద్రత ఆడిట్ నిర్వహిం చాలని యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గనిశెట్టి కోరారు.

అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి
-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 283 విజ్ఞప్తులు -జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, జూన్ 29, మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలు రీ-ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ, వారి అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణమే పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కు అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 283 విజ్ఞప్తులు అందాయి.వాటిలో రెవెన్యూ శాఖకు (సి సి ఎల్ ఏ) చెందినవి 166 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 15, సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంబంధించి 16, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 15, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు సంబంధించి 4, రూరల్ డెవలప్ మెంట్ నకు సంబంధించి 7 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 83 వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి వై. శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామమణి, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నరు

మైనింగ్ పేరుతో పర్యావరణాన్నినాశనం చేయొద్దు

ఆనందపురం, జులై 29, మేజర్‌న్యూస్: కుసులవాడలో మైనింగ్ కి కేటాయించిన స్థలాన్ని సోమవారం ఉదయం ఆనందపురం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం. జగ్గు నాయుడు ఆధ్వర్యంలో బృందం పర్యటించింది ముందుగా కుసులవాడ గ్రామం సర్వే నెంబరు 104 లో 69 ఎకరాల కొండను పరిశీలించారు ఈ కొండ ను కేంద్ర ప్రభుత్వం మైనింగ్ కి అనుమతుల కోరుతూ స్థానిక రెవెన్యూ అధికారులకు పంపించారు. ఆగస్టు 28వ తేదీన గ్రామంలో ప్రజాఅభిప్రాయ సేకరణకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు పంచాయతీ కార్యాలయంలో నోటీస్ బోర్డులు అతికించారు. ఈ మేరకు సిపిఎం బృందం కుశలవాడ సర్వేనెంబర్ 104 చేరుకొని పరిశీలించారు అనంతరం కుసులవాడ గ్రామపంచాయతీ సచివాలయం చేరుకొని గ్రామ కార్యదర్శి వీఆర్వోలతో క్వారీ అనుమతుల జీవో ని పరిశీలించారు అనంతరం ఆనందపురం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తాసిల్దార్ శ్యాం ప్రసాద్ ను కలిసి క్వారీ వివరాలను అడిగి తెలుసుకున్నారు తమకు ఎలాంటి సమాచారం రాలేదని కేవలం క్వారీ విషయమై పంచాయతీ కార్యాలయంలో నోటీసులుజి అతికించమని తాసిల్దార్ పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం మైనింగ్ డిపార్ట్మెంట్ ఉండి ఎటువంటి ఆదేశాలు వచ్చిన తదుపరి చర్యలు చేపడతామని పేర్కొన్నారు ప్రస్తుతం సర్వే నెంబరు 104 లో ఎవరెవరు రైతులు ఉన్నారు వివరాలకు కూడా తెలీదని అధికారులు ఆదేశాలు మేరకు సర్వే చేపడతామని పేర్కొన్నారు అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం జగ్గు నాయుడు మాట్లాడుతూ కుసులవాడ సర్వేనెంబర్ 104 లో 69 ఎకరాలను ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం సరి కాదని తెలిపారు

మహిళను గాయపరిచిన వ్యక్తి అరెస్టు

మధురవాడ, జులై 29, మేజర్‌న్యూస్: మధురవాడలో సంచలనం సృష్టించిన బాలికపై దాడి కేసులో ముద్దాయి చెవ్వేటిసురేష్ 32 ను అదుపులో తీసుకున్న పోలీసులు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో నార్త్ ఏసిపి సునీల్ మాట్లాడుతూ దివ్య అనే 19 సంవత్సరాల మహిళ తాను పనిచేస్తున్న టిఎఫ్సి అనే బ్యాకరి నుండి 23వ తేదీన రాత్రి 10:30 సమయంలో పబ్లిక్ టాయిలెట్స్ కు మెల్లగా అదే ప్రదేశంలో మద్యం సేవించి ఉన్న సురేష్ అనే పాత నేరస్తుడు ఆమెపై దాడి చేసి సెల్ ఫోన్ తీసుకొని వెళ్ళిపోగా ఆమె సుమారు రెండు గంటల పాటు అదే ప్రదేశంలో నిశ్చేస్తు రాలే ఉండిపోయిందని , అనంతరం రాత్రి 1:30 సమయంలో కొమ్మది పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న తన హాస్టల్ కు వెళ్లగా హాస్టల్ వార్డెన్ ఆమెకు గాయాలు ఉండటం చూసి పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం జరిగిందన్నారు.

తదనంతరం తమ ఆధ్వర్యంలోనే ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించామని ఆమె ప్రస్తుతం బాగానే ఉందని తెలియజేశారు. అయితే నిందితుడు సురేష్ గతంలో కూడా ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడ్డాడని సెల్ ఫోన్ అపహరించిన తర్వాత బాధితురాలు స్నేహితులు, కుటుంబ సభ్యులు ఫోన్లు చేయగా ఫోన్ ఎత్తి తన పేరు సురేష్ అని జిమ్ కొచ్ నని తను బార్ లో ఉన్నానని 500 ఫోన్ పే చేయమని నిర్భయంగా చెప్పాడు. అయితే పోలీసులు చాకచక్యంగా సెల్ ఫోన్ ఆధారంగా నిందితున్ని కనిపెట్టి కేసు ఒక కొలిక్కి తీసుకువచ్చారు. అయితే నిందితుడు తన మానసిక పరిస్థితి బాగోలేదని మెంటల్ హాస్పిటల్ లో జాయిన్ అయినట్టు సమాచారం తెలుసుకున్న పోలీసులు హాస్పటల్ వద్దకు వెళ్లి నిందితుని అదుపు లోనికి తీసుకొని విచారిస్తున్నాం అని తెలియజేశారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలు పట్ల శ్రద్ధ తీసుకోవాలి
జిల్లా సహిత విద్యా విభాగ కోఆర్డినేటర్: బి.శకుంతల

కే. కోటపాడు, జూలై 29, మేజర్‌న్యూస్: దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, జిల్లా సహిత విద్యా విభాగ కోఆర్డినేటర్ బి. శకుంతల అన్నారు. సోమవారం ఆమె మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం స్థానిక జడ్పీ హైస్కూల్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల యొక్క సామర్థ్యాలను భవిత కేంద్రం ఉపాధ్యాయులు గుర్తించాలని అన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత అంశాలపై సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం పద్మావతి, ఎంఈఓ 1 ప్రసాద్, ఎంఈఓ 2 సత్యనారాయణ, ఉపాధ్యాయురాలు భవాని, సహిత ఉపాధ్యాయులు, సిహెచ్ కన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినతుల పరిష్కార వ్యవస్థకు 205 వినతులు
-వినతులకు గడువు లోగా పరిష్కరించాలి
-జాయింట్ కలెక్టర్ కార్తీక్

విజయనగరం బ్యూరో, జూలై 29, మేజర్‌న్యూస్: అధికారులు ఏ రోజు వినతులు ఆ రోజే చూడాలని, నాట్ వ్యూ ఉండకూడదని , అలాగే వచ్చిన వాటిని గడువు లోగా నే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజా వినతుల పరిష్కార వ్యవస్థకు వివిధ సమస్యలపై ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో జేసి మాట్లాడుతూ అధికారులు రీ ఓపెన్ అయిన వాటిని కూడా నిర్దేశిత గడువు లోగా పంపాలని, అన్లైన్ లో ఏ స్టేజి లో కూడా పెండింగ్ కనపడకూడదని అన్నారు. ఎన్నికల ముందు పలు శాఖల వద్ద పెండింగ్ ఉన్న 18 వినతులు ఈ రోజే పరిష్కరించాలని సూచించారు. సోమవారం వివిధ సమస్యలపై ప్రజల నుంచి 205 వినతులు అందాయి. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కార్తీక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత వినతులు స్వీకరించారు. రెవిన్యూ శాఖ సమస్యలపై 135, డి.ఆర్.డి.ఏ. కు సంబంధించి 17, జిల్లా పంచాయతీ శాఖ కు 15, వైద్య శాఖ కు సంబంధించి 07, మున్సిపల్ శాఖకు 16 చొప్పున అందగా మిగిలినవి ఇతర శాఖలకు సంబంధించిన వినతులు అందాయి.

గుంటసీమలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

దుంబ్రిగుడ, జూలై 29, మేజర్‌న్యూస్: మండలంలోని గుంటసీమ పంచాయతీ కేంద్రంలో ఉచిత క్యాన్సర్ ప్రాథమిక పరీక్షలు సోమవారం నిర్వహించారు. ప్రభుత్వ గిరిజన బాలుర అశ్రమ పాఠశాలలో ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. వైఎస్ జయమ్మ మెమోరియల్ ట్రస్ట్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, పాడేరు ఐటీడీఏ అధ్వర్యన క్యాన్సర్ పరీక్షల శిభిరం జరిగింది. రొమ్ము, గొంతు, గర్భసాయ, నొటి క్యాన్సర్ పరీక్షలతోపాటు ఈసిజీ పరిక్షలు నిర్వహించారు. 164 మంది గిరిజనులు పాల్గొని అయా పరిక్షలను నిర్వహించుకున్నారు. వైద్యాధికారి పి. రాంబాబు, క్యాంపు కో అర్డినేటర్ కనకేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 30న డుంబ్రిగుడలో, 31న కించు మండలో ఉచిత క్యాన్సర్ పాథమిక పరీక్షలను నిర్వహించనున్నామని అయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైధ్యధికారి గౌతమ్, వైద్యసిబ్బంది గిరిజనులు పాల్గోన్నారు.

శిక్ష శప్తహ్ కార్యక్రమాలు ముగింపు

పరవాడ, జూలై 29, మేజర్‌న్యూస్: విద్యార్థులకు చదువుతోపాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలకు ఉపయోగపడతాయని జిల్లా విద్యాశాఖ అధికారిని వెంకట లక్ష్మమ్మ అన్నారు. సోమవారం శిక్ష శప్తహ్ ముగింపు వేడుకలలో చివరి రోజు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారిని హాజరయ్యారు పాఠశాలలో విద్యార్థులు ,ఉపాధ్యాయులు,తెలుగుదేశం, జనసేన పార్టీ, బిజెపి నాయకులతో కలిసి డి ఈ ఓ సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దివాకర్ ,హెచ్ఎం అప్పలనాయుడు స్థానిక సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, పాఠశాల కమిటీ చైర్మన్ బి వెంకటలక్ష్మి ,తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు బిజెపి నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత
డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ద్విచక్ర వాహదారునికి 10 వేలు జరిమానా

చోడవరం, జూలై 29, మేజర్‌న్యూస్: పట్టణంలోని లక్ష్మీపురం రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆర్చి వద్ద అక్రమంగా తరలిస్తున్న ఏడు మద్యం సీసాలను సోమవారం పట్టుకున్నట్లు ఎస్ఐ శేఖరం తెలిపారు. గౌరీపట్నం గ్రామానికి చెందిన గొన్న బత్తుల అంజి సుమారు 2, 208 రూపాయల విలువైన మద్యం తరలిస్తుండగా పట్టుకొని, మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే అన్నవరం రోడ్డులో మద్యం సేవించి వాహనం నడుపుతున్న ద్విచక్ర వాహనదారునికి 10 వేల రూపాయలు జరిమానా విధించామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న నలుగురు పైన కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ .తెలపాలి.